ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

కరీంనగర్

జిల్లా వార్తలు

5

గురువారం 25 జనవరి 2024



కాంగ్రెస్, బీజేపీ లోపాయికారి ఒప్పందాలు

- ఎవరేమి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా
- ఎంపీ బండి సంజయ్‌కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సవాల్



సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

కరీంనగర్ టౌన్, జనవరి 24: కాంగ్రెస్, బీజేపీ లోపయకారీ ఒప్పందాలను ఎండగట్టాలని, ఎంపీగా బండి సంజయ్‌కుమార్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బుధవారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్, బీజేపీలపై నిప్పులు చెరిగారు. రెచ్చగొట్టే వాఖ్యలు చేయడం తప్ప ఎంపీగా బండి సంజయ్‌కుమార్ ఒక గుడి కట్టలేదు.. ఒక బడి తేలేదు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడ శ్రీరాజేశ్వరస్వామి, కొండగట్టు శ్రీఆంజనేయస్వామి, ఇల్లందకుంట శ్రీరామాలయానికి మోదీ నుంచి ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన సిరిసిల్ల, జగిత్యాలకు నవోదయ గురుకుల పాఠశాలనైనా తెచ్చారా... గంగుల కమలాకర్, వినోద్‌కుమార్‌లు టిటిడి అధికారులతో చర్చించి శ్రీవెంక టేశ్వరస్వామి దేవాలయం కట్టిస్తే చాటుమాటున వచ్చి పూజలు మాత్రం చేశారని అన్నారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కరీంనగర్‌కు ఐఐఐటీ దాదాపు తీసుకువచ్చే విధంగా కృషిచేస్తే అదీ కూడా తేలేదని, కేసీఆర్ ఎంపీగా ఉన్నపుడు మంజూరు చేయించిన కొత్తపల్లి- మనోహరాబాద్ రైల్వేలైను కూడా కరీంనగర్ వరకు పూర్తి చేయించలేక పోయారని, అట్టర్ ఫ్లాఫ్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అంటూ విమర్శించారు 2014లో కరీంనగర్ ఎంపీగా గెలిచిన వినోద్‌కుమార్ ఐదేళ్లలో పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. ఎంపీ వినోద్‌కుమార్, ప్రస్తుత ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని అన్నారు. పార్లమెంట్‌లో గళం విప్పి తెలంగాణపై చర్చించేందుకు గులాబీ జెండా ఎగురాలని, ఎంపీగా వినోద్‌కుమార్ గెలిస్తేనే కరీంనగర్‌లో అభివృద్ధి సాధ్యమవుతుందని, బీఆర్ఎస్‌ను గెలిపించుకోవలసిన అవసరముందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని కాంగ్రెస్, బీజేపీలు చూస్తున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని నిలవరించేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయికారి ఒప్పందాలను ప్రజల్లో ఎండగట్టాలని సోషల్ మీడియా వారియర్స్‌కు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా రాజకీయంలో అత్యంత కీలకమని వివరించారు.

● హామీలతో ప్రజలను నమ్మించిన కాంగ్రెస్

డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తామని, ఇప్పుడు రైతుబంధు 10వేలు వస్తుందని, మేము అధికారంలోకి రాగానే 15వేలు ఇస్తామని, పెన్షన్లను 2 వేలకు బదులు నాలుగు వేలు ఇస్తామని, 200లోపు కరెంటు బిల్లులు చెల్లించవద్దు సోనియాగాంధీ మీ బిల్లులు చెల్లిస్తుందంటూ రేవంత్‌రెడ్డి హామీలతో ప్రజలను నమ్మించారని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు కాదు.. మెనిఫెస్టో, మహిళా డిక్లరేషన్, యువత డిక్లరేషన్, రైతు డిక్లరేషన్ అన్నీ కలిపి 420 హామీలు ఇచ్చారని, వాటిని ప్రజలకు వివరించి అమలు అయ్యే వరకు పోరాడుదామని అన్నారు. డిసెంబర్ 9 పోయింది..జనవరి 9 పోయి ఫిబ్రవరి 9 వస్తుంది.. ఇప్పటికీ రుణమాఫీ చేయలేదు.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రోడ్డుపై బట్టలూడదీసి నగ్నంగా నిలబెడతామని కేటీఆర్ కాంగ్రెస్ సర్కార్‌ను హెచ్చరించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసినవారంతా ఇప్పుడే బాధపడుతున్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ లేదు.. రైతుబంధు ఇప్పటికీ ఇవ్వలేదు. కేసీఆర్ సర్కార్ ఇప్పటికే రైతుబంధు వేసేవారంటూ ఆలోచిస్తున్నారని అన్నారు. రైతు భరోసా ఇచ్చామంటూ రేవంత్‌రెడ్డి దావోస్‌లో పచ్చి అబద్ధమాడారని, రైతుబంధు పేరు మార్చారే కానీ రైతుబంధు డబ్బులు కూడా ఇవ్వలేదని విమర్శించారు. క్వింటాల్ ధాన్యానికి 500 బోనస్ ఇస్తామన్న సర్కార్ ఇచ్చిందా.. ఇచ్చి తీరాలని అన్నారు. ఎరువులు, విత్తనాల దుకాణాల వద్ద క్యూకట్టాల్సి వస్తుందని ఎవరూ అనుకోలేదని, మళ్లీ ఆ రోజులు వచ్చాయని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ ప్రకటించే ముందు బస్సుల సంఖ్య పెంచారా, బస్సుల కండీషన్ ఎలా ఉంది.. అలే విషయాలను తెలుసుకోకుండా అనాలోచితంగా ఫ్రీ అమలు చేయడంతో బస్సుల్లో మహిళలు కొట్టుకుంటున్నారని, డబ్బులు పెట్టుకొని వెళ్లే పురుషులకు సీట్లు దొరకడం లేదని ఎవరూ సంతృప్తిగా లేరని ఎద్దేవా చేశారు. గ్యారంటీ అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదన్నారు.

అభివృద్ధిని కోరుకునే పార్టీ బీఆర్ఎస్ : వినోద్‌కుమార్



మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలను సోషల్ మీడియా అత్యంత ప్రభావితం చేస్తుందని, మోదీ సోషల్ మీడియాతోనే ప్రధాని అయ్యారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నిరంతరం అభివృద్ధిని కోరుకుంటుందని, కేసీఆర్ ప్రజలు సుఖమైన జీవనం సాగించాలని కోరుకుంటారే తప్ప వేరొకటి ఆలోచించరని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సాధించిన స్మార్ట్‌సిటీ వంటి పనులను ప్రజలకు వివరించాలని, ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియా వారియర్లు, పార్టీశ్రేణులను కోరారు. ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని, కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసుకునే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ మారుతామంటూ కొందరు అసత్యపు ప్రచారం చేస్తున్నారని, ప్రాణం ఉన్నంతవరకు కేసీఆర్, కేటీఆర్ వెంటే ఉంటానని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, ఒడితెల సతీష్‌బాబు, జడ్పీచైర్మన్లు, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ సునీల్‌రావు మాజీ ఎమ్మెల్సీ నారదాసులక్ష్మణ్‌రావు, మాజీ సివిల్ సప్లయి కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, బీఆర్ఎస్‌వి రాష్ట్రఅధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, బాలకిషన్, కేడీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరిశంకర్, కార్పొరేటర్లు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు మూడో స్థానమే

అధికారం పోయినా అహంకారం తగ్గని కేటీఆర్

- నిధులపై కేసీఆర్ చర్చకు రావాలి
- బీజేపీ జాతీయప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

భగత్‌నగర్, జనవరి 24: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు మూడో స్థానమేనని, అధికారం పోయినా కేటీఆర్‌కు అహంకారం తగ్గలేదని బీజేపీ జాతీయప్రధాన కార్యదర్శి ఎంపీ బండిసంజయ్ కుమార్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ ఇంకా అధికారంలో ఉన్నానని భావిస్తున్నాడన్నారు. కేసీఆర్ పాలనలో అరాచకాలను అవినీతిని బయటపెట్టిందే బీజేపీ అని అందుకే బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారన్నారు. కేటీఆర్ అహంకారం వల్లే బీఆర్ఎస్ సర్వనాశనమైందన్నారు. కరీంనగర్‌లో అభ్యర్థులు కరువయ్యారని అరువు నేతను తీసుకు వచ్చారన్నారు. కరీంనగర్ అభివృద్ధి నిధులపై చర్చకు సిద్ధమా అన్నారు. వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న వద్ద కేసీఆర్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇక్కడున్న సోకాల్డ్ మేధావి వినోద్‌కుమార్ టిప్పర్ దరఖాస్తులు పంపినా ఒక్క పని చేయలేదన్నారు. ఆయన కేటీఆర్ కుటుంబానికి తప్ప ఎవరికీ ఉపయోగపడలేదన్నారు.జగిత్యాల-కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి, ఎల్కతుర్తి-సిద్దిపేట రోడ్డు, కరీంనగర్-వరంగల్ రోడ్డు మరమ్మతు కోసం 41 కోట్లు రూపాయలు తీసుకువచ్చామన్నారు. కరీంనగర్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు, తీగలగుట్టపల్లి ఆర్ఓబీ నిర్మాణం, శాతవాహన యూనివర్సిటీ, ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హోదా తీసుకు వచ్చామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో వేలాది కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో మూడు వేల ఇండ్లు మంజూరు చేయించామని, ఇంకా కావాలంటే కేంద్రంతో మాట్లాడి మంజూరు చేయిస్తామన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటికి నిధులు మంజూ రు చేయిస్తే దారి మళ్లించారన్నారు. తాను పార్లమెంట్ స్టాండింగ్‌కమిటీ సభ్యుడిగా ఉండిలేఖలను బయట పెడితే దిగొచ్చా రన్నారు. దేశం కోసం, ధర్మం కోసం హిందూ ధర్మ రక్షణ కోసం జైలు కెళ్లిన చరిత్ర తనదన్నారు. సవాల్‌చేసి పాతబస్తీ వెళ్లి సత్తా చాటామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బండి సంజయ్

28న కరీంనగర్‌కు అమిత్ షా రాక

కరీంనగర్, జనవరి 24(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): ఈ నెల 28న కరీంనగర్‌లో నిర్వహించే బీజేపీ కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి నగరం లోని కన్యకాపరమేశవరి దేవాలయం వద్ద బీజేపీ ముఖ్య కార్యకర్తల బేటీలో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ మైదానంలో ఈ నెల 28న నిర్వహించే బీజేపీ సమ్మేళనానికి కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరు కానున్నారన్నారు. సమావేశానికి ఒక్కో పోలింగ్ బూత్ నుంచి 20 మంది కార్యకర్తలను ఆహ్వానిస్తున్నామన్నారు.

అక్రమార్కులపై పోలీసుల వేట

- లొంగిపోయిన కార్పొరేటర్ జంగిలి సాగర్
- విచారణ, అరెస్టు, 14 రోజుల రిమాండ్
- పలువురు కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులపై సీపీకి ఫిర్యాదుల వెల్లువ

కరీంనగర్ క్రైం, జనవరి 24 : భూ ఆక్రమణలు, డబ్బుల కోసం బెదిరింపులు, దౌర్జన్యాల వంటి నేర ఘటనలకు పాల్పడి ఇంత కాలం రాజకీయ నాయకుల అండదండలతో తప్పించుకు తిరుగుతున్న అక్రమార్కుల వేట కొనసాగుతున్నది. సాధారణ ప్రజలు, రిటైర్డ్ ఉద్యోగులు, రాజకీయ అండలేని వారి ఇళ్ల స్థలాలు, భూములను కబ్జాచేయటం వంటి నేర ఘటనలకు పాల్పడిన సంఘటనలపై పోలీస్‌కమిషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేక దృష్టి సారించి ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ పేరిట ప్రత్యేక పోలీసు టీంను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ ప్రత్యేక పోలీసుటీం సీపీ మానిటరింగ్‌తో భూకబ్జాలకు పాల్పడిన అక్రమార్కులను వేటాడే పని కొనసాగిస్తున్నది. ఇప్పటికే ఒక కార్పొరేటర్, మరో బీఆర్ఎస్ నాయకుడిని వారం రోజుల కిందట అరెస్టు చేసి, జైలుకు తరలించగా మరో కార్పొరేటర్‌ను బుధవారం అరెస్టు చేసి జైలుకు తరలించారు.

సీతారాంపూర్ 21వ డివిజన్ కార్పొరేటర్ జంగిలి సాగర్ భూకబ్జాలు, బెదిరింపులు, అక్రమంగా ప్రవేశించి కూల్చివేతలు, దౌర్జన్యాలకు సంబంధించిన నేర ఘటనలపై పదుల సంఖ్యలో పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదులు రాగా వీటిపై విచారణ జరిపి కొత్తపల్లి ఠాణాలో కేసు నమోదు చేశారు. కాగా తనపై ఫిర్యాదులు వచ్చాయని తెలుసుకున్న జంగిలిసాగర్ గత 4 రోజుల నుంచి ఫోన్ స్విఛాఫ్ చేసి తప్పించుకు తిరుగుతున్నట్లు తెలిసింది. దీంతో సాగర్‌ను పట్టుకునేందుకు సీపీ ప్రత్యేక పోలీసుటీంను రంగంలోకి దింపగా అతని వద్ద పనిచేసే ఇద్దరు సహాయకులను రెండు రోజుల కిందట అదుపులోకి తీసుకుని విచారించినట్లు సమాచారం. మరోవైపున సాగర్, కుటుంబ సభ్యుల, అనుచరుల ఫోన్‌కాల్ డాటా సేకరించి, టవర్ లోకేషన్, ఇతర ఆధునిక సాంకేతికపరిజ్ఞానంతో అతని స్థావరాన్ని గుర్తించినట్లు సమాచారం. సాగర్ అరెస్టు, పోలీసులు విచారణ నుంచి తప్పించుకునేందుకు యాంటిస్పేటరీ బెయిల్ కోసం కూడా ప్రయత్నించినట్లు తెలిసింది. ఇంకోవైపున హెచ్చరికతో అన్నివైపుల నుంచి ఒత్తిడి పెరిగి, దారులన్నీ మూసుకుపోయి అష్టదిగ్బంధనంకు గురైన సమయంలో బుధవారం 11 గంటల సమయంలో ఒక న్యాయవాదితో కలిసి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో లొంగిపోయినట్లు సమాచారం. వెంటనే జంగిలి సాగర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం అరెస్టు చేసి సాయంత్రం కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఫిబ్రవరి 6(14 రోజుల) వరకు రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించారు. తనను రూ. 40 లక్షలు డిమాండ్ చేసి, తన భూమి(సర్వే నెంబరు 64/బిలో 25.5 ఎకరాలు)లో 4 గుంటలు ఇవ్వాలని బెదిరించి అక్రమంగా రోడ్డు వేశాడని, రూ. 10 లక్షలు బెదిరించి తీసుకుని, మరో రూ. 30 లక్షలు డిమాండ్ చేస్తూ నిర్మాణాలను అడ్డుకుంటున్నాడని సీతారాంపూర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ తాటిపల్లి లింగారెడ్డి ఫిర్యాదుతో జంగిలిసాగర్‌పై బుధవారం కొత్తపల్లి ఠాణాలో ఐపీసీ సెక్షన్ 447, 427, 386, 506 ప్రకారం కేసు నమోదు చేశారు. జంగిలి సాగర్‌పై గతంలో కరీంనగర్ రూరల్, కొత్తపల్లి ఠాణాలో మరో 3 కేసులు నమోదయ్యాయి.

● కీలక డాక్యుమెంట్లు స్వాధీనం



కార్పొరేటర్ జంగిలి సాగర్‌ను కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

వారం రోజుల కిందట భూకబ్జాకు సంబంధించిన కేసులో అరెస్టు అయిన కార్పొరేటర్ తోట రాములు, బీఆర్ఎస్ నాయకుడు చీటి రామారావులను పోలీసులు కస్టడికి తీసుకుని రోజంతా విచారించారు. భగత్‌నగర్‌లోని రాములు ఇంటితో పాటు గంగాధర రామారావు ఇం టిలో పోలీసులు వారిద్దరి సమక్షంలోనే సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదులలో వచ్చిన ఆరోపణలు, అరెస్టు సమయంలో వారి వద్ద లభించిన డాక్యుమెంట్ల ఆధారంగా రాములు, రామారావులను పలు కోణాల్లో ప్రశ్నలు సంధించి విచారించి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది. ఈ సమాచారంతో ఈ కేసుకు సంబంధించి ఇంక కొందరి ప్రమేయం ఉన్నట్లు సమాచారం. అలాగే ఒక మాజీ ప్రజాప్రతినిధికి సంబంధించిన కొంత స్థలాన్ని కూడా అతన్ని బెదిరించి బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ప్రచారం జరుగుతున్నది. దీనిపై కూడా పోలీసులు విచారించినట్లు తెలిసింది.

● కార్పొరేటర్ల అరెస్టులతో కలకలం

భూకబ్జాలు, ఇతర అక్రమదందాలతో ప్రమేయం ఉన్న ఇద్దరు కార్పొరేటర్లు అరెస్టు అయి కటకటాల పాలవడంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లలో కలకలం రేగింది. ఇప్పటి వరకు పోలీస్‌కమిషనర్‌కు అందిన 150పైగా ఫిర్యాదుల్లో సగం వరకు కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులపైనే వచ్చాయని సమాచారం. ఇందులో ఆరుగురు కార్పొరేటర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

విచారణలో ఎవరెవరి పేర్లు

ఇద్దరు కార్పొరేటర్లు, ఒక బీఆర్ఎస్ నాయకుడిని ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ పోలీసు అధికారులు ప్రత్యేకంగా విచారించగా పలువురి పేర్లు బయటకు వచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ భూకబ్జాలు, అక్రమ వసూళ్లు, బెదిరింపులలో తెర వెనుక ఎవరెవరు ఉన్నారు? ఏమి ఆశించి? ఎవరి కోసం? అక్రమాలకు పాల్పడ్డారు, ఏ పెద్ద తలకాయల అండ ఉందనేది కూడా ఆరా తీసినట్లు తెలిసింది. దీంతో ఈ అక్రమాలతో సంబంధం ఉన్నవారి వెన్నులో వణుకు ప్రారంభమైంది. అరెస్టు అయిన ముగ్గురి సెల్‌ఫోన్ కాల్‌డాటాలో వారితో తరచుగా మాట్లాడిన వారు ఆందోళనకు గురవుతున్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

- కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణతో బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల్లో గుబులు



చొప్పదండిలో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కరీంనగర్ అర్బన్, జనవరి 24 : ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు భయాందోళన చెందుతున్నారని శాసనసభ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆయన బుధవారం కరీంనగర్ మీదుగా జగిత్యాల జిల్లా పర్యటకు వెళతుండగా నగరకాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌక్ వద్ద మంత్రికి స్వాగతం పలికారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమీ డోకాలేదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తోందని, 64 మంది ఎమ్మె ల్యేలం ఐక్యంగా ఉన్నామన్నారు. తెలంగాణలో మెజార్టీ ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాల్లో ఐటీ టవర్‌లు నిర్మించి వదిలేశారని, స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించలేకపోయారని ఆరోపించారు. ఐటీ టవర్‌లలో ఉద్యోగాల కల్పనకు దిగ్గజ కంపెనీలతో మాట్లాడుతున్నామని, ఇప్పటికే కరీంనగర్ ఐటీ టవర్‌లో హెచ్‌సీఎల్ కంపెనీ నిర్వంచాలని కోరామని మంత్రి తెలిపారు. త్రీటైర్ పట్టణాలలో కూడా ఐటీ టవర్లు నిర్మించి స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత 40 వేల కోట్ల పెట్టుబడులు రావటం ఇదే మొదటిసారని, ఈ పెట్టుబడులు వందశాతం రాబట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

● ప్రభుత్వంపై విమర్శలు రాక్షస ఆనందానికి నిదర్శనం

చొప్పదండి : కాంగ్రెస్ ప్రభుత్వంపై నెలరోజులకే విమర్శలు చేయడం వారి రాక్షస ఆనందానికి నిదర్శనమని రాష్ట్ర ఐటీ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిపక్షాలపై మండిపడ్డారు. బుధవారం హైదరాబాద్ నుంచి ధర్మపురికి వెళ్తున్న మంత్రి శ్రీధర్‌బాబుకు మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా తమపాలనపై విమర్శలు చేయడం దుర్మార్గమని ఖండించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు జమ్మికుంట మున్సిపాలిటీలో అవిశ్వాస సమావేశం

జమ్మికుంట రూరల్, జనవరి 24: జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో గురువారం అవిశ్వాస సమావేశం జరుగనుంది. 28 రోజుల ఉత్కంఠకు ఎట్టకేలకు తెర పడనుంది. మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావుపై కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య 20మంది సంతకాలతో కూడిన అవిశ్వాస నోటీస్‌ను గత నెల 29న జిల్లా ఉన్నతాధికారులకు అందజేశారు. ఆ సమయంలో ఆయన వెంట 18మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. చైర్మన్ రాజేశ్వర్‌రావు తన కుమార్తె వివాహ వేడుకలో ఉన్నారు. అవిశ్వాస నోటీస్‌కు ముందు రోజు రాత్రి సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. 28న రాత్రి అవిశ్వాస నోటిస్‌లో సంతకాలు పెట్టిన సభ్యుల ఇళ్లలోకి వెళ్లి సంతకాలు పెట్టించారు. అయినప్పటికీ వెనక్కి తగ్గని పొనగంటి మల్లయ్య మరుసటి రోజు అవిశ్వాస నోటీస్ ఉన్నతాధికారులకు అందజేశారు. ఎమ్మెల్యే సైతం సభ్యులను వెంట పెట్టుకుని కలెక్టర్‌ను కలిసి ఇరువై మంది సంతకాలు చేసిన పత్రం అందజేసి, అవతలి వ్యక్తి ఇచ్చిన అవిశ్వాస నోటిస్‌లోని సంతకాలు సరైనవి కావని, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 25న సమావేశానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఇటీవల 30మంది కౌన్సిలర్లకు నోటీస్‌లు అందజేశారు.

మున్సిపల్ కార్యాలయంలో 25న ఉదయం 10గంటలకు అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేశారు. బల నిరూపణకు ముందుగా ఇరువై మంది సభ్యులు హాజరు కావాల్సి ఉంటుంది. ఒక్కరు తగ్గినా అవిశ్వాసం వీగి పోతుంది. పొనగంటి మల్లయ్య క్యాంపులో 16మంది, చైర్మన్ క్యాంపులో 14మంది ఉన్న విషయం తెలిసిందే. చైర్మన్ వర్గం సమావేశానికి దూరంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో అవిశ్వాసం వీగి పోవడానికి ఎక్కువ అవకాశాలు లేకపోలేదు.

ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టకు చర్యలు

- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణా జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి డిఎల్ఎస్‌సి సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరుపడం, రవాణా చేయడం వంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రభుత్వ లేదా ప్రైవేట్ నిర్మాణాలన్నిటికీ మన ఇసుక వాహనం ద్వారా మాత్రమే అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటిపి ఆధారంగా ఇసుకను అనుమతి ఇవ్వడం జరుగుతుందని, నిర్దేశించిన క్వారీల ద్వారా మాత్రమే ఇసుక తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ ఇసుక కృత్రిమ కొరత లేకుండా చూడాలని, సంబంధితశాఖల అధికారలందరూ అక్రమ రవాణాపై తనిఖీలు ముమ్మరం చేసి ఉక్కుపాదం మోపాలని సూచించారు. జిల్లాలో మన ఇసుక వాహనం ద్వారా ఇసుకను తరలించేందుకు 2030 వాహనాలు నమోదు చేసుకున్నాయని తెలిపారు. జిల్లాలో అక్రమ రవాణా జరిపే వాహనాలకు ఆన్‌లైన్ ద్వారా చలాన్‌లను జనరేట్ చేసేలా చూడాలని అన్నా రు. జిల్లాలో అన్యాక్రాంతమైన భూములలో జరిపిన భవన నిర్మాణాలపై చర్యలు తీసు కోవడం జరుగుతుందని, ఇందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కూడా తగిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవోలు కె.మహేశ్వర్, ఎస్.రాజు, గనులు, భూగర్భశాఖ సహాయసంచాలకుడు ఎన్. రామాచారి, జడ్పీ సీఈవో పవన్‌కుమార్, ఎసీ పీలు ఎ.లక్ష్మీనారాయణ, కాశీనాథ్, తహ సీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● నేడు జాతీయ ఓటరు దినోత్సవం

కరీంనగర్ టౌన్ : ఓటు ప్రాముఖ్యత తెలిపేలా జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోని బూత్ స్థాయిలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని బూత్‌స్థాయిలో నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ నినాదాలతో ఓటరు ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రారంభమైన జేఈఈ మెయిన్స్ పరీక్షలు

● మొదటి రోజు 422 మందికి 382మంది హాజరు

తిమ్మాపూర్, జనవరి24: దేశవ్యాప్తంగా వివిధ ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్(జేఈఈ మెయిన్స్) పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలి విడత జేఈఈ మెయిన్స్ పరీక్షలు తిరిగి ఈ నెల 27,29,30,31, ఫిబ్రవరి 1 వరకు జరగనున్నాయి. మొదటి రోజు జిల్లాలో కేవలం మండలం కేంద్రంలోని ఐయాన్ డిజిటల్ జోన్ పరీక్ష కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం ఒకే సెషన్‌లో పేపర్ -2 పరీక్షలు నిర్వహించారు. మిగతా రోజుల్లో రెండు సెషన్‌లలో పేపర్ - 1 పరీక్ష నిర్వహించనున్నారు. పేపర్-2లో భాగంగా బీఆర్క్, బీ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్షలు జరిగాయి.

ఈ పరీక్షల నిర్వహణకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు జరిగిన ఈ పరీక్షకు రెండు గంటల ముందు నుంచి 12.30గంటల నుంచి విద్యార్థులను అనుమతించారు. విద్యార్థులు తమవెంట అడ్మిట్ కార్డును, ఫొటో తో కూడిన ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులను పరిశీలించి అనంతరం లోనికి అనుమతించారు. బుధవారం జరిగిన పరీక్షలకు 422 మందికి 382మంది విద్యార్థులు హాజరు కాగా 40మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఎన్‌టీఏ సీటీ కో ఆర్డినేటర్ లలిత కుమారి తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

జమ్మికుంట రూరల్, జనవరి 24: జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లికి చెందిన రామడుగు సంపత్‌రావు ఇంట్లో విద్యుదాఘాతంతో నిత్యావసర వస్తువులు పూర్తిగా దగ్ధం అయ్యాయి. పొలం పనుల నిమిత్తం కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లగా కొద్ది గంటల వ్యవధిలోనే ఇంట్లో నుంచి దట్టమైన పొగలు వస్తున్నాయని స్థానికులు ఫోన్ చేసి చెప్పారు. దీంతో హుటాహుటిన వారు వచ్చేసరికే ఇంట్లోని నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొత్తం దగ్ధం అయ్యాయి. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని, రూ.3లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం అందజేసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ కుమార్ కోరారు.

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్‌2 నోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్‌ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

'రెవెన్యూ' వద్ద ఆ భూమి రికార్డుల్లేవ్!

- హైదరాబాద్-శ్రీశైలం హైవే భూమి వివరాలివ్వాలని ఎన్‌హెచ్ఏఐకు వినతి
- 'రహదారికీ రైతుబంధు'పై విస్తృత చర్చ
- 'ఆంధ్రజ్యోతి' కథనంపై అధికారుల ఆరా

ఆమనగల్లు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): 'రహదారికీ రైతుబంధు' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం సర్వత్రా చర్చనీయాంశమైంది. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి నిర్మించిన భూమికి ప్రభుత్వం ఏళ్లుగా రైతుబంధు సొమ్ము ఇస్తూ వచ్చిన వైనాన్ని 'ఆంధ్రజ్యోతి' బయటపెట్టింది. అయితే రోడ్డు నిర్మించిన భూమికి సంబంధించి రెవెన్యూ అధికారుల వద్ద సరైన రికార్డులు లేనట్లు సమాచారం. దాంతో ఆ రికార్డులు అందజేయాలని రెవెన్యూ అధికారులు.. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులను కోరినట్లు తెలిసింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో ఈ సమస్య వెలుగుచూసింది. రోడ్డు కోసం పట్టా భూములను సేకరించినా దానికి అనుగుణంగా రికార్డుల్లో మార్పు చేయలేదు. గత ప్రభుత్వ లోపాల వల్ల ఈ భూమికి రైతుబంధు సహాయం అందుతుండడమే కాక మరో సమస్య కూడా తలెత్తుతోంది. భూముల ధరలకు రెక్కలు వస్తుండడంతో చాలామంది రైతులు జాతీయ రహదారి ఉన్న భూమిని కూడా ధరణి రికార్డుల ఆధారంగా విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఇదే జరిగితే పెద్దఎత్తున వివాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదు. ఇటీవల కడ్తాల- మైసిగండి మధ్య రోడ్డు నిర్మాణం జరిగిన 1.20 ఎకరాల భూమి.. ధరణి పాస్ పుస్తకంలో కూడా ఉండడంతో రూ.5 కోట్లకు విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దాన్ని వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయకుండా బ్లాక్‌లిస్టులో పెట్టాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు అందింది.


హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి

కాగా, ఎన్‌హెచ్ఏఐ అధికారులను రికార్డులు అడగడంతో పాటు రోడ్డు ఉన్న సర్వే నంబరు భూములను పరిశీలించి సంబంధిత రైతుల రికార్డుల నుంచి ఆ భూమిని తొలగించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇటు ప్రభుత్వం ఈ విషయమై ఉన్నతస్థాయి విచారణ జరిపిస్తే అనేక విషయాలు వెలుగుచూసే అవకాశం ఉందన్న అభిప్రాయం స్థానిక ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. ఆమనగల్లుకు చెందిన ఓ రైతు ఇటీవల స్థానిక తహసీల్దార్‌కు, కడ్తాల్‌కు చెందిన మరో రైతు ప్రజావాణిలో సీఎం రేవంత్ రెడ్డికి ఇదే విషయమై ఫిర్యాదు చేశారు.

కేసీఆర్‌ను సీఎం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బాధాకరమేమీ కాదని, చాలా చిన్న దెబ్బ మాత్రమే తగిలిందని అన్నారు. "ప్రజలు మనల్ని ఛీకొట్టలేదు. 39 స్థానాల్లో గెలిచాం. మరో 14 స్వల్ప తేడాతో ఓడాం. ఆ 14 స్థానాల్లో ఇతర పార్టీలు గతంలో రెండు, మూడు, నాలుగుసార్లు వరుసగా పోటీచేసి.. ఒక్కసారైనా గెలిపించాలంటూ ఏడవడంతో ప్రజలు భావోద్వేగాలతో వారికి ఓటేశారు. ఇందులో ఆరేడు స్థానాలు బీఆర్ఎస్ గెలిస్తే ఎలా ఉండేది? 1.85 శాతం ఓట్ల తేడాతో మాత్రమే అధికారం కోల్పోయాం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పు ను అవమానపరిచే విధంగా మాట్లాడవద్దని పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్‌కు సూచించారు. "కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్‌లో గెలిచాం. మిగిలిన నాలుగింటిలో కూడా వారు సానుభూతితోనే గెలుపొందారు. అయినా మనకంటే వారికి కేవలం ఐదారు వేల ఓట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయి. ఈ ఏడుపు, సానుభూతి ఎప్పటికీ ఉండదు" అని వ్యాఖ్యానించారు.

420 హామీలతో ప్రజలను నమ్మించారు..

ఎన్నికల్లో తప్పుడు హామీలతో రేవంత్‌రెడ్డి ప్రజలను నమ్మించారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలే కాకుండా.. మేనిఫెస్టోలో పేర్కొన్నవన్నీ కలిపి 420 హామీలు ఇచ్చారని, వాటిని ప్రజలకు వివరించి అమలయ్యే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుంటే రోడ్డుపై బట్టలూడదీసి ప్రభుత్వాన్ని నగ్నంగా నిలబెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాను పదునుగా వాడుకొని నరేంద్రమోదీ ప్రధానమంత్రి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పారు. రైతు భరోసా ఇచ్చామంటూ రేవంత్‌రెడ్డి దావో‌స్‌లో పచ్చి అబద్ధం చెప్పారని, రైతుబంధు పేరు మార్చారే తప్ప.. డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. రైతుబంధు పడలేదంటే చెప్పుతో కొడతామంటూ మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. రైతు భరోసా రాని70 లక్షల మంది రైతులు ఈ ప్రభుత్వాన్ని చెప్పుతో కొడతారో, ఓట్లతో కొడతారో ఆలోచించుకోవాలన్నారు. క్వింటాల్ ధాన్యానికి ఇస్తామన్న రూ.500 బోనస్ ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. మార్పు కావాలని ఓట్లు వేసిన 6.5 లక్షల ఆటో కార్మికుల కుటుంబాల కొంప కొల్లేరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వారికి ఏ అవకాశమచ్చినా కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎరువులు, విత్తనాల దుకాణాల వద్ద క్యూ కట్టాల్సి వస్తుందని ఎవరూ అనుకోలేదని, మళ్లీ ఆ రోజులు వచ్చాయని విమర్శించారు. బస్సుల సంఖ్యను పెంచకుండా, బస్సుల కండిషన్ ఎలా ఉందో తెలుసుకోకుండా అనాలోచితంగా మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడంతో బస్సుల్లో వారు కొట్టుకుంటున్నారని తెలిపారు. మరోవైపు డబ్బులు పెట్టుకొని వెళ్లే పురుషులకు సీట్లు దొరకడం లేదని, ఎవరూ సంతృప్తిగా లేరని అన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని కోటి 57 లక్షల మంది మహిళలకు నెలకు 2,500 ఇవ్వకుంటే తాట తీయాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని అసెంబ్లీలో ప్రశ్నిస్తే.. తాము ఆ హామీ ఇవ్వలేదని భట్టివిక్రమార్క అన్నారని చెప్పారు.


బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ భేటీలో మాట్లాడుతున్న కేటీఆర్

మతం, దేవుళ్లతో బీజేపీ రాజకీయం..

బీజేపీ ఎంపీలు మతం, దేవుళ్లతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. నిత్యం మతం, ధర్మం అంటూ రెచ్చగొడుతూ కరీంనగర్‌లో గెలిచిన బండి సంజయ్‌కుమార్ అట్టర్ ఫ్లాప్ ఎంపీ అని విమర్శించారు. వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట రామాలయానికి మోదీ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. ఐదేళ్లలో సంజయ్ చేసిన అభివృద్ధి ఏంటో మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నలుగురు ఎంపీలను ఓడించింది బీఆర్ఎస్ కాదా? రెండు పార్టీలు ఒకటైతే కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోయేవారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోదీ, అదానీ ఒకటేనంటూ రేవంత్, రాహుల్ గాంధీ ప్రచారం చేశారని, ఇప్పుడు ఆయనతోనే ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌లో మోదీ, అదానీ తరువాత.. రేవంత్ మూడో ఇంజన్‌గా మారారన్నారు. కేసీఆర్ సర్కారు పదేళ్లు అదానీని రాష్ట్రంలో అడుగుపెట్టనీయలేదని, అమిత్‌షా, మోదీ సూచనతోనే అదానీతో రేవంత్ ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర సంస్థలను అదానీకి కట్టబెడతారన్నారు. రేవంత్ మరో ఏక్‌నాథ్ షిండే అయినా ఆశ్చర్య పోవలసిన అవసరం లేదని, మైనారిటీలు ఆలోచించాలని సూచించారు.


మీడియాతో ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి

విపక్ష ఎమ్మెల్యేలు సీఎంను కలవకూడదా?


- రేవంత్ తెలంగాణ రాష్ట్రానికి సీఎం కాదా?
- సమస్యల పరిష్కారం కోసమే కలిశాం
- పార్టీని వీడేది లేదు.. ప్రతిపక్షంలోనే ఉంటాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీత, ప్రభాకర్‌రెడ్డి మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): "కాంగ్రెస్ పార్టీకే.. రేవంత్ ముఖ్యమంత్రా? తెలంగాణకు కాదా? నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష నేతలు సీఎంను కలవకూడదా?" అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కె.మాణిక్‌రావు ప్రశ్నించారు. తాము కాంగ్రెస్‌లో చేరుతున్నామంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. రెండ్రోజుల క్రితం ఈ నలుగురు ఎమ్మెల్యేలూ సీఎం రేవంత్‌ను కలవడంతో వారు పార్టీ మారుతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో వారు బుధవారం మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగానే కలిశామని, ప్రజాసమస్యలను చర్చించడంతోపాటు సెక్యూరిటీ, ప్రొటోకాల్ సమస్యలపై కూడా మాట్లాడామన్నారు. ప్రతిపక్షంలో ఉంటే సీఎంను, మంత్రులను కలవకూడదా? ప్రధాని మోదీని, కేంద్రమంత్రులను సీఎం రేవంత్ కలవడం లేదా అని ప్రశ్నించారు. తమ నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి అంశాల్లో సహకరించాలని సీఎంను కోరామన్నారు. కాంగ్రెస్ లోకి వెళ్లాల్సిన అవసరం తమకు ఏముందని వారు ప్రశ్నించారు. సీఎంను మాత్రమే కాదని, సమస్యల పరిష్కారం కోసం మంత్రులనూ కలుస్తూనే ఉంటామన్నారు. తమపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆపాలని, లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ మారే ప్రసక్తే లేదని.. ప్రతిపక్షంలోనే ఉండి పోరాడతామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్సే మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని అన్నారు.

రాహుల్ ప్రజల్లోకి వెళ్తుంటే బీజేపీకి ఎందుకంత భయం?

- గుడికి వెళ్లడానికీ అసోం సీఎం అనుమతి కావాలా?
- అప్పట్లో బతుకమ్మ పేరుతో కవిత మాదిరిగానే ఇప్పుడు రామాలయం పేరుతో మోదీ సినిమా చూపిస్తున్నారు..
- అయోధ్య గుడికి కారకుడైన అడ్వాణీని సన్మానించారా?: జగ్గారెడ్డి

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): "రాహుల్‌గాంధీ ప్రజల్లోకి వెళుతుంటే.. బీజేపీకి ఎందుకంత భయం? రాహుల్ గాంధీ గుడికి పోవద్దా? అందుకు అసోం సీఎం అనుమతి తీసుకోవాలా?" అంటూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి ప్రశ్నించారు. అసోం ప్రజలకు ఇబ్బంది లేకుండా రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగుతోందని, అయితే ప్రధాని మోదీ దగ్గర మెప్పు కోసమే పాదయాత్రను అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ అడ్డుకున్నారని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని యాత్ర చేయకుండా అడ్డుకునే కుట్రను బీజేపీ చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. గాంధీభవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. మోదీ పాలనలో న్యాయమైన పాలన జరగట్లేదని, ధరల పెరుగుదలకూ అడ్డూ అదుపూ లేకుండా పోతోందని విమర్శించారు. దీనిపై ప్రజలను సంఘటితం చేసే పనిలో భాగంగా రాహుల్‌గాంధీ 'న్యాయ్ యాత్ర'ను చేపట్టారని, అసోంలో రాహుల్ యాత్రను బీజేపీ వాళ్లు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే అసోం ప్రభుత్వం అక్కడ శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తోందని ఆరోపించారు. నిన్న మొన్నటిదాకా బతుమ్మ పండుగే లేనట్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ పేరుతో సినిమా చూపించిందని, ఇప్పుడు ప్రధాని మోదీ.. రామాలయం పేరుతో సినిమా చూపిస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు ఈ మధ్యనే కళ్లు తెరిచి.. రాములవారిని మొక్కాలని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. "రాములవారు పుట్టిన తర్వాత బీజేపీ పుట్టిందా? బీజేపీ పుట్టిన తర్వాత దేవుడు పుట్టాడా? ఆ పార్టీ పుట్టి కేవలం 40 ఏళ్లు అవుతుంది. సీతమ్మ, రాములవారు పుట్టి నాలుగు యుగాలవుతోంది. ప్రధాని మోదీ, ఇక్కడి బీజేపీ నేతలు సీతారాముల కల్యాణం చేస్తారో లేదో తెలియదు నేను. మాత్రం ప్రతియేటా చేస్తాను" అని వ్యాఖ్యానించారు. అయోధ్య గుడికి అసలు కారకుడు బీజేపీ సీనియర్ నేత అడ్వాణీ అని, ఆయన దేశమంతా తిరిగి అయోధ్యలో రామాలయం కట్టాలని ప్రచారం చేశారని చెప్పారు. అలాంటి అడ్వాణీని కనీసం సన్మానించారా? అంటూ బీజేపీ నేతలను నిలదీశారు. సొంత పార్టీ నేత అడ్వానీ త్యాగమే గుర్తించని బీజేపీ.. కాంగ్రెస్ పార్టీ నేతల త్యాగం గుర్తిస్తుందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను ఎందుకు కలిశారో తనకు తెలియదు కానీ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎంను ఎమ్మెల్యేలు కలవాలంటే కుదిరేది కాదన్నారు. గత తొమ్మిదేళ్లలో దక్కని అవకాశాన్ని సీఎం రేవంత్ 2 నెలల్లోనే కల్పించారన్నారు. గత తొమ్మిదేళ్లుగా చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.



గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

ఈసీ ఆదేశాలతో వేటు పడిన ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు

- అమోయ్‌కుమార్, సుశీల్‌కుమార్, శ్రీధర్‌లకు బాధ్యతలు..

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో వేటు పడిన ఐఏఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పోస్టింగులు ఇచ్చింది. ఈమేరకు సీఎస్ శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే.. వేటు పడిన అధికారులకు అప్రాధాన్య పోస్టింగులు ఇవ్వడం గమనార్హం. అలాగే సుదీర్ఘకాలం పాటు సింగరేణి సంస్థ సీఎండీగా పని చేసి, ఇటీవల బదిలీ అయి వెయిటింగ్‌లో ఉన్న ఎన్.శ్రీధర్‌కు కూడా ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆయన్ను షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలు చూస్తున్న సాగునీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాను బాధ్యతల నుంచి రిలీవ్ చేసింది. ఈసీ ఆదేశాలతో పోస్టింగులు కోల్పోయి, వెయిటింగ్‌లో ఉన్న డి.అమోయ్‌కుమార్‌ను పశు సంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీగా, టి.వినయ్‌కృష్ణారెడ్డిని వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీగా, ఎస్.హరీశ్‌ను రవాణా, రోడ్లు-భవనాల శాఖ జాయింట్ సెక్రటరీగా ప్రభుత్వం నియమించింది. గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్న పి.కాత్యాయనిదేవిని బదిలీ చేసి తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్(టీఎస్ఐఆర్‌డీ) సీఈఓగా నియమించింది. ఈ పోస్టు అదనపు బాధ్యతలు చూస్తున్న పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాను రిలీవ్ చేసింది. అలాగే వెయిటింగ్‌లో ఉన్న నాన్-కేడర్ అధికారి సుశీల్‌కుమార్‌ను గనుల శాఖ డైరెక్టర్‌గా నియమించింది.

మే నెలలో ఎంసెట్.. నేడు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): వచ్చే మే నెలలో ఎంసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ గురువారం విడుదలకానుంది. ఎంసెట్‌తోపాటు రాష్ట్రంలో నిర్వహించే ఇతర ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లను కూడా ఇదే రోజున అధికారులు విడుదల చేయనున్నారు. ఈ ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఆమోదం తెలిపారు. ఎంసెట్‌తోపాటు లాసెట్, ఐసెట్, ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షలను నిర్వహించాల్సి ఉంది. ఈ సెట్ల షెడ్యూల్‌ను ముందుగానే విడుదల చేస్తే అందుకనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావడానికి అవకాశముంటుంది. అధికారులు కూడా ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకునే వీలుంటుంది. ఈ నేపథ్యంలో ఆయా సెట్లను నిర్వహించే కమిటీలు, కన్వీనర్లను కూడా ప్రకటించనున్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నియామక ఫైల్‌ను

సత్వరం ఆమోదించండి

తమిళిసైతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌తో భేటీ అయ్యారు. ప్రభుత్వం తరఫున నిర్వహించే గణతంత్ర దినోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఆమెను ఆహ్వానించారు. గవర్నర్‌తో 20 నిమిషాలపాటు ప్రత్యేకంగా సాగిన సమావేశంలో.. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నియామకం, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లపై చర్చించినట్టు సమాచారం. టీఎస్‌పీఎస్సీకి చైర్మన్‌ను నియమించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్న ప్రభుత్వం.. రెండు రోజుల క్రితమే దానికి సంబంధించిన ఫైల్‌ను పంపింది. దానికి సత్వరం ఆమోదం తెలపాలని సీఎం, డిప్యూటీ సీఎం ఈ భేటీలో గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్టు తెలిసింది. ఆ ప్రక్రియ ముగిసిన వెంటనే సభ్యులకు సంబంధించిన జాబితాను కూడా పంపిస్తామని చెప్పినట్టు సమాచారం. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నందున ఈ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు వారు గవర్నర్‌కు వివరించారు. తమిళిసై కూడా దీనికి సంబంధించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నట్టు విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి. ఇక గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయానికి వస్తే.. గత ప్రభుత్వం దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించగా, వారిని నామినేట్ చేయడానికి తమిళిసై నిరాకరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ కోటాలో నియమితులయ్యేవారు సాహిత్యం, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, సమాజ సేవ వంటి రంగాల్లో నిష్ణాతులై ఉండాలి. ఈ అర్హతలు లేవంటూ దాసోజు, కుర్ర పేర్లను గవర్నర్ తిరస్కరించారు. ఈ నేపథ్యంలో.. రేవంత్ సర్కారు ఆ కోటా కింద ఇద్దరి పేర్లను ప్రతిపాదిస్తూ ఫైల్‌ను గవర్నర్‌కు పంపాలని భావించింది. అయితే ఈలోగా దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ కోర్టుకు వెళ్లారు. తమ పేర్లను తిరస్కరించడం చట్టవిరుద్ధమని.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా తమను నామినేట్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వారు కోర్టును కోరారు. దీంతో.. ఈ విషయం కోర్టులో ఉన్నందున తాను నిర్ణయం తీసుకోలేనని రేవంత్ సర్కారుకు గవర్నర్ స్పష్టం చేశారు. తాజాగా బుధవారం ఈ కేసును అడ్మిట్ చేసుకున్న న్యాయస్థానం.. ఎమ్మెల్సీలుగా కొత్త ప్రభుత్వం ప్రతిపాదించినవారిని గవర్నర్ నామినేట్ చేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించింది. కాబట్టి ఈ ప్రక్రియపై ముందుకు వెళ్లొచ్చనే అభిప్రాయంలో ఉన్న ప్రభుత్వం.. ఆ విషయాన్ని గవర్నర్‌కు తెలిపింది. తాము ఈ కోటాకు అర్హులైన వ్యక్తులనే సిఫారసు చేస్తామని రేవంత్, భట్టి బుధవారం భేటీలో తమిళిసైకి వివరించగా.. దీనిపై న్యాయసలహా తీసుకుంటానని ఆమె చెప్పినట్టు తెలిసింది. ఫిబ్రవరి 2వ వారంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించే ఉద్దేశంతో ఉన్న నేపథ్యంలో రేవంత్, భట్టి ఆ విషయాన్ని కూడా గవర్నర్ వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. కాగా.. గత కేసీఆర్ సర్కారు తీరుకు భిన్నంగా గణతంత్ర దినోత్సవాలకు గవర్నర్‌ను నేరుగా కలిసి ఆహ్వానించిన సీఎం, డిప్యూటీ సీఎం.. గవర్నర్ ప్రసంగానికి సంబంధించిన విషయాలను కూడా వివరించారు.


రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

సైన్స్ సెమినార్‌లో సెయింట్ జార్జ్ విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న సెయింట్ జార్జ్ చైర్మన్ ఫాతిమారెడ్డి

కరీంనగర్ రూరల్, జనవరి 24: జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ (సిబిఎస్‌ఈ) పాఠశాల 8వ తరగతి విద్యార్థి బి.చాతుర్య ప్రతిభ చాటారు. నగరంలోని సైన్స్ మ్యూజియంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొని మిల్లెట్స్ ఫర్ హెల్త్ అండ్ సస్టైనబల్ అనే టాపిక్‌పై సెమినార్ ఇచ్చింది. ఇందుకు గాను బి చాతుర్యజిల్లా స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. తమ పాఠశాల విద్యార్థి ప్రథమస్థానంలో నిలువడం పట్ల పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి విద్యార్థిని, ఇన్‌చార్జి టీచర్ మమతను అభినందించారు.

కోరా జాన్సన్ పాఠశాలలో ఆటల పోటీలు



కబడ్డీ ఆడుతున్న బాలికలు

కరీంనగర్ స్పోర్ట్స్ 24: జిల్లా కేంద్రంలోని కోరా జాన్సన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖేల్ పేరున ఆటల పోటీలను నిర్వహించారు. పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్‌రెడ్డి ఈపోటీలను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డి, ఖోఖో, రన్నింగ్, స్కిప్పింగ్, బుక్‌బ్యాలెన్సింగ్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సహజ వనరులను కాపాడుకోవాలి



ఎస్‌యూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్‌వి శ్రీరంగప్రసాద్‌కు సన్మానం

కరీంనగర్ రూరల్, జనవరి24: సహజ వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శాతవాహన యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్‌వి శ్రీరంగప్రసాద్ అన్నారు. బుధవారం నగునూరులోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. విద్యార్థులు రసాయన, సూక్ష్మ జీవ శాస్త్రలపై పట్టు సాధించ డానికి అనునిత్యం సాధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. గురుకుల డిగ్రీ కళాశాలలో పర్యావరణ, పరిరక్షణ, పర్యవేక్షణ పద్ధతుల గురించి రసాయన శాస్త్రం, సూక్ష్మ జీవశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సుకు విశేష స్పందన లభించింది. రెండవ రోజు సదస్సులో 180 మంది అధ్యాపకులు, 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్‌సిఓ డిసిఓ కె శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు దేవులపల్లి బిరామాచారి, రాజగోపాల్ సుబ్రమణ్యం, శాతవాహన యూనవర్సిటీ ఆచార్యులు డాక్టర్ ఎ జయంతి, కాకతీయ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ ఇ సుజాత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత, సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎస్ సుష్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె గీతారాణి, జి స్వప్న, కె స్వాతి, బిమనీష, అధ్యాపక బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభకు కేటీఆర్ పరామర్శ



బొడిగె శోభను పరామర్శిస్తున్న కేటీఆర్

సైదాపూర్, జనవరి 24: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ భర్త బొడిగె గాలయ్య ఇటీవల మృతి చెందగా, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే లు వొడితెల సతీష్‌కుమార్, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ బుధవారం బొడిగె శోభతో పాటు కుటుంబ సభ్యులను సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వపల్లిలో పరామర్శించారు. ఈ మేరకు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గాలన్న పోరాడిన విషయాలను తలుచుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడిగె పద్మజ-కొంరయ్య, మాజీ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లను సన్మానించిన ఎంవీఐ, డీఎం



హుజూరాబాద్‌లో ఆర్టీసీ డ్రైవర్‌ను సన్మానిస్తున్న ఎంవీఐ, డీఎం

హుజూరాబాద్, జనవరి 24: జాతీయ రోడ్డు భద్రతోత్సవాల్లో భాగంగా డ్రైవర్స్ డేను పురస్కరించుకొని బుధవారం హుజూరాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో కార్మికులను ఎంవీఐ ఠాకూర్ ఈశ్వర్‌సింగ్ సన్మానించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాల గురించి డ్రైవర్లకు ఎంవీఐ వివరించారు. డ్రైవర్లు ఏకాగ్రతతో ప్రమాదాలు జరగకుండా ప్రయాణీకులను వారి గమ్య స్థానాలను చేర్చాలన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి పాటుపడాలన్నారు. విధులు నిర్వహణలో డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డీపో మేనేజర్ శ్రీకాంత్, సర్వర్‌పాషా, సమ్మయ్య, జాఫార్, రాములు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

28న పీవీ జిల్లా సాధన సదస్సు

జమ్మికుంట, జనవరి 24: హుజూరాబాద్ సిటీ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 28న ఏర్పాటు చేసిన పీవీ హుజూరాబాద్ జిల్లా సాధన సదస్సును విజయ వంతం చేయాలని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ బిమోజు సదానందం అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుకు ముఖ్యతిధిగా ప్రొఫెసర్ కోదండరామ్ హాజరు కానున్నట్లు తెలిపారు. హుజూరాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, జమ్మికుంట మండలాల విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, సామాజిక, రాజకీయవేత్తలు, వ్యాపార వర్గాలు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, వేల్పుల రత్నం, గిడిశెట్టి వెంకట్రాజం, ప్రభాకర్, రవీందర్, సారయ్య, నారాయణ, మొగిలి, వీరన్న, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల విచారణను వేగవంతం చేయాలి

-సీపీ అభిషేక్ మొహంతి



మాట్లాడుతున్న సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్ క్రైం, జనవరి 24: పెండింగ్ కేసులలో త్వరితగతిన సాక్ష్యాధారాలను సేకరించి విచారణను పూర్తి చేయాలని పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి అన్నారు. కరీంనగర్ పట్టణ పోలీసు సబ్ డివిజన్ స్థాయి నేరసమీక్ష సమావేశాన్ని బుధ వారం కరీంనగర్ టౌన్ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పట్టణ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు ఠాణాల వారీగా పెండింగులో ఉన్న కేసుల వివ రాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పోలీఠాణాల ఎస్‌హెచ్‌ఓలు పిటిషన్ మేనేజ్‌మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఎటువంటి కేసులైనా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచకూడదన్నారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతోపాటు, ఆర్థిక నేరాలు, భూతగాదాలు, అక్ర మంగా భూ ఆక్రమణ, రౌడీ షీటర్స్‌పై నిఘా, పెండింగ్ వారెం ట్ల అమలు, తదితర అంశా లకు ప్రాధాన్యం ఇవ్వాలని పోలీస్ కమీషనర్ అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు నరేందర్ (టౌన్ డివిజన్), విజయ్ కుమార్ (సీసీఆర్‌బీ), సీఐలు సరిలాల్ (వన్‌టౌన్), వెంకటేష్ (టూ టౌన్), శ్రీనివాస్(త్రీటౌన్), శ్రీలత (మహిళ పోలీసు ఠాణా) ఇతర ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

భగత్‌నగర్, జనవరి 24: డ్రైవర్స్ డే సందర్భంగా బుధవారం కరీంనగర్-2 డిపోలో ప్రమాదరహిత సర్వీసు ఉన్న కరీంనగర్-1, 2 డిపో డ్రైవర్లను రీజినల్ మేనేజర్ ఎస్.సుచరిత ఘనంగా సన్మానించారు. ప్రమాద రహిత డ్రైవర్లుగా ఎంపికైన కరీంనగర్-1, 2 డిపోల్లో బి వెంకటయ్య, ఆర్ మునీం దర్, సిహెచ్ లక్ష్మయ్య, సిహెచ్ నాగభూషణం, ఎస్ రాజేందర్, అల్‌తాఫ్ హుస్సేన్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి శ్రీనివాస్, కరీంనగర్-1, 2 డిపో మేనేజర్లు ఎల్ మల్లేశం, వి మల్లయ్య, శ్రీనివాస్, నరహరి, తిరుపతి, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

కరీంనగర్ రూరల్, జనవరి 24: ఎదిగే పిల్లలు రక్తహీనతను అధిగమించడానికి పౌష్టికాహారం తీసుకోవాలని డీఈవో జనార్ధన్‌రావు అన్నారు. బుధవారం కొత్తపల్లి మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌బికెఎస్ కరీంనగర్ టీంఎ ఆధ్వర్యంలో అనీమియా ముక్త భారత కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని డిఐఓ డాక్టర్ సాజిద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌బికెఎస్ మెడికల్ ఆఫీసర్ ఎండిహబీబుద్దీన్, డాక్టర్ సరిత, ఏఎన్ఎం రజిత, ప్రధానోపాధ్యాయులు స్వదేశ్ కుమార్, సరస్వతి, మల్లిక పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల అధ్యాపకుడు శ్రీనివాస్‌కు డాక్టరేట్

గణేశ్‌నగర్, జనవరి 24: ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్, కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేసున్న అందె శ్రీనివాస్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆటోమేటిక్ బ్రెయిన్ స్ట్రోక్ క్లాసిఫికేషన్ అండ్ డిటెక్షన్ యుసింగ్ ఏఐ బేస్డ్ డేటా మైనింగ్ టెక్నిక్స్ అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్. జోసెఫ్ పి.మోసిగంటి పర్యవేక్షణలో ఈ పరిశోధన చేసినట్లు తెలిపారు.

పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలను కరీంనగర్‌లో కలపాలి

సుభాష్‌నగర్, జనవరి 24: పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల జిల్లా లతో పాటు బెజ్జంకి, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ కోరారు. ఈ మేరకు బుదవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల విభజన, నూతన జిల్లాల ఏర్పాటు అశాస్త్రీయంగా చేసిందన్నారు. అలాగే ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా బెజ్జంకి మండలాన్ని సిద్దిపేటలో కలిపారని, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సైతం అదే తరహాలో సిద్దిపేటలో కలిపారని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు తిరిగి వాటిని కరీంనగర్ జిల్లాలో కలపాలని కోరారు.

నేడు ఎన్నీల ముచ్చట్లు

కరీంనగర్ కల్చరల్, జనవరి 24: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో 129వ ఎన్నీల ముచ్చట్ల కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం 6 గంటల నుంచి విశ్రాంత ప్రిన్సిపల్, రచయిత అన్నాడి గజేందర్‌రెడ్డి ఆతిథ్యంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు సీవి కుమార్, దామరకుంట శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కవులు, రచయితలు తమ కవితలతో భగత్‌నగర్ చాలెంజర్ స్కూల్ (శ్రీచైతన్య జూనియర్ కళాశాల సమీపం)వీధిలోని గజేందర్‌రెడ్డి నివాసానికి రావాలని కోరారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న ఎస్‌యూ వీసీ సంకశాల మల్లేశ్

గణేశ్‌నగర్, జనవరి24: విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శాత వాహన విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ సంకశాల మల్లేశ్ అన్నారు. ఎస్‌యూలోని ఎంబీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బుధవారం ఏర్పాటు చేసిన ఇండక్షన్ ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా వీసీ మాట్లాడుతూ సృజనాత్మకత కలిగిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉంటా యన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంజీఎం సత్యనారాయణ మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంలో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీరంగప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. ఇన్ చార్జి ప్రిన్సిపాల్, హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు మంచి సంస్థల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ అధ్యాపకులు మనోజ్ కుమార్, టి.కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

12న నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించాలి

సుభాష్‌నగర్, జనవరి 24: ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలాసత్పతి అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 1-19 సంవత్సరాల లోపు పిల్లలకు నులి పురుగులు ఉన్నట్లైతే వారిలో రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి లేకపోవడం కడుపునొప్పి వంటి వాటితో బాధపడుతుంటారని తెలిపారు. వారందరికి ఆల్బెండజోల్ మాత్రను అందించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, డీఆర్‌డీవో శ్రీలత, డిడబ్ల్యూవో సరస్వతి, మెప్మాపీడీ రవీందర్, జడ్పీసీఈవో పవన్‌కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు, యూనిసెఫ్ అధికారి డాక్టర్ అతుల్‌నిగమె, డాక్టర్ సుజాత, డాక్టర్ జువైరియా, సోషల్ వేల్ఫేర్ డిడి నెతానియల్, డీపీఆర్‌వో కలీం, బీసీ వేల్ఫేర్ ఆఫీసర్ అనిల్‌ప్రకాశ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి

కరీంనగర్ టౌన్, జనవరి 24: పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధ వారం శిశు గృహంలోని నాలుగు నెలల బాబును మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా దత్తత పొందిన తల్లిదండ్రులకు బాబుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, సీడీపీవో కస్తూరి, శిశుగృహ మేనేజర్ తేజస్విని, రాజేశ్, రమేశ్, క్రిస్టిఫర్‌పాల్గొన్నారు.

జాతీయ బాలికా దినోత్సవంపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్

కరీంనగర్ టౌన్, జనవరి 24: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. బుధవారం నగరంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యు కేషనల్ ఇనిస్టిట్యూట్ సొసైటీని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనుకు మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయం కోసం స్థలాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



తిమ్మాపూర్‌లోని నిర్మిత కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

తిమ్మాపూర్, జనవరి 24: మండలంలోని మహాత్మానగర్ ఎల్ఎండీ కాలనీలో గల ఎస్ఆర్ఎస్‌పి క్వాటర్‌లో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయానికి ఎక్కువ మంది పాఠకులు రాకపోవడాన్ని గమనించిన అదనపు కలెక్టర్ గ్రంథాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అక్కడికి తరలించాలని ఆదేశించారు. దీనిలో భాగంగా మండల అధికారులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ గురువారం తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయ అవరణలో ఉన్న నిర్మిత కేంద్ర భవనాన్ని పరిశీలించారు. గ్రంథాలయాన్ని నిర్మిత కేంద్రంలోనికి తరలిస్తే ఎలా ఉంటుంది, ఇక్కడ సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయి, ఇంకా ఏమైనా అవసరాలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కనకయ్య, ఎంపిడివో రవీందర్ రెడ్డి, ఎంపివో కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మహేందర్ రావు ఉన్నారు.

వరి పొలాలను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు

శంకరపట్నం, జనవరి 24: యాసంగి వరి పంటలో జింకు లోపం, సల్ఫైడ్ దుష్ప్రభావం, మొగి పురుగు సమస్య లు అక్కడక్కడ తీవ్రంగా కనిపిస్తున్నాయని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అన్నారు. బుధవారం శంకరపట్నం మండలంలోని మెట్‌పల్లి సొసైటీ పరిధిలోని మొలంగూర్, కన్నాపూర్ గ్రామాల్లోని వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పైరు పై జింకు దాతులోపం కనిపించగానే లీటర్ నీటికి రెండు గ్రాముల జింకు సల్ఫేట్ కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. జింక్ సల్ఫేట్ ద్రావ ణంలో ఎలాంటి పురుగు మందులు వాడరాదన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ఏవో రాచకొండ శ్రీనివాస్, మెట్‌పల్లి సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి, డైరెక్టర్ బుచ్చిరెడ్డి ఉన్నారు.

నూతన కార్యవర్గానికి సన్మానం

జమ్మికుంట, జనవరి 24: జమ్మికుంట పట్టణంలోని అడ్తీదారుల సంఘం భవణంలో అడ్తీదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం వ్యాపారులు ఘణంగా సన్మానించారు. అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్‌రావు, గౌరవ అధ్యక్షులు పాకాల రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుత్తి కుమారస్వామి, కోశాధికారి రావికంటి సత్యనారాయణ, సభ్యులకు శాల్వలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు బచ్చు భాస్కర్, ముక్క శివన్న, బచ్చు వీరన్న, ముక్క నారాయణ, నగునూరి రవీందర్, రావికంటి బాబన్న, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

కర్పూరీ ఠాకూర్ జయంతి వేడుకలు

సుభాష్‌నగర్, జనవరి 24: నాయీ బ్రాహ్మణ సంఘం నగర శాఖ ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ జయంతి వేడుకలను నిర్వహించారు. బుదవారం నగరంలోని సంఘం కార్యాలయంలో ఈ వేడుకలను నిర్వహిచారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య, ప్రధానకార్యదర్శి పగడాల జయరాం, జిల్లా గౌరవాధ్యక్షుడు ఎర్రబొజ్జ నర్సయ్య, నగర అధ్యక్షుడు జంపాల సంపత్, కార్యదర్శి కంది వెంకటేశ్ పాల్గొన్నారు.

●సుభాష్‌నగర్, జనవరి 24: తెలంగాణ నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కర్పూరీ ఠాకూర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి పాల్గొన్నారు.

గురుకుల భవన నిర్మాణానికి నిధుల మంజూరు చేస్తా

● ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, జనవరి 24: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాన ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నా రు. బుధవారం కళాశాల పేరెంట్స్ కమిటీ ఎమ్మెల్యేను కలిసి కళాశాలకు నూతన భవన నిర్మాణం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పేరెంట్స్ కమిటీ సన్మానించింది.

ఈ కార్యక్రమంలో పిటిసి చైర్మన్ సంబాజి శేఖర్, సానాది వెంకటేశ్, వైస్ ప్రిన్సిపాల్ దీప్తి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



చైర్మన్ రమేష్‌రెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు

తిమ్మాపూర్, జనవరి24: స్థానిక శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బీఫార్మసీ విద్యార్థులకు, ద్వితీయ సంవత్సరం బీఫార్మసీ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని, జీవితంలో అభివృద్ధి దిశగా సాగుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఫార్మసీ రంగంలో వస్తున్న నూతన అవిష్కరణల పట్ల అవగాహన కలిగి ఉండాలని, పట్టుదల చిత్తశుద్ధితో విద్యార్థులు వారి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ నర్సింహారెడ్డి, అధ్యాపకులు ధనుంజయ్, రాంప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ కోసం పాటు పడాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

హుజూరాబాద్, జనవరి 24: బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని తహసీల్దార్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక, బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, సీడీపీవో భాగ్యలక్ష్మి, ఎస్ఐ సాంబయ్య, ఎంపీవో సురేందర్, నర్సింహారెడ్డి, తిరుపతమ్మ, రమేష్ తదితరులున్నారు.

గ్యాస్ సిలిండర్ లీకేజీతో అగ్నిప్రమాదం

కరీంనగర్ క్రైం, జనవరి 24: కరీంనగర్‌లోని విద్యారణ్యపురి కాలనీలో బుధవారం వంటగ్యాస్ సిలిండర్ లీకేజీతో శివరాత్రి వెంకటయ్య ఇంటిలో మంటలు అంటుకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం అందించటంతో ఫైరింజన్‌తో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 2 లక్షల నగదు, 4తులాల బంగారం, బియ్యం, టీవీ, బెడ్స్, సెల్‌ఫోన్‌లు, డాక్యుమెంట్లు కాలి దగ్ధమయ్యాయని బాధితుడు తెలిపారు. విచారణ జరుపుతున్నామని కరీంనగర్ ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్ తెలిపారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

కరీంనగర్ క్రైం, జనవరి 24: కట్టరాంపూర్ ప్రాంతంలోని బుధవారం ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ఒకటో ఠాణా పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుంచి 19,610 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆవుల అక్రమ తరలింపు.. కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 24: కరీంనగర్ రాజీవ్‌నగర్‌లోని కబేలాకు అక్రమంగా రెండు ఆవులు, మూడు దూడలను తరలిస్తుండగా బుధవారం వేకువజామున బ్లూకోల్ట్స్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఒకటో ఠాణా పోలీసులు తెలిపారు. ఆవులను కబేలాకు తరలిస్తున్న మహ్మద్ ఇమ్రాన్‌పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

రోడ్డు ఆక్రమణకు యత్నం.. సీపీకి ఫిర్యాదు

కరీంనగర్ క్రైం, జనవరి24: కొత్తపల్లి మండలం చింతకుంటలోని 91/ఏలో 13 గుంటల స్థలంలోని 20 అడుగుల రోడ్డు(సుమారు 200గజాలు)ను ఇద్దరు వ్యక్తులు ఆక్రమించు కునేందుకు ప్రయత్నిస్తున్నారని చింతల సంజీవరెడ్డి, సాన పద్మలు బుధవారం పోలీస్‌కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలి పారు. ఈ రోడ్డును విక్రయించాలని చూస్తున్నవారిపై గతంలో కొత్తపల్లి ఠాణాలో ఫిర్యాదు చేశామని తెలిపారు. నగర శివా రులో ఒక ఇంటిని తాకట్టుపెట్టుకుని డబ్బులు ఇచ్చిన ఒక కార్పొరేటర్ ఆ ఇంటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని బాధితుడు సీపీకి ఫిర్యాదు చేశాడు. ఈ రెండింటిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ఎరువులు ఎక్కువ ధరకు అమ్మితే కేసు

గంగాధర, జనవరి 24: రైతులకు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ రమేష్ బాబు అన్నారు. బుధవారం గంగాధర, గర్షకుర్తి గ్రామాల్లో డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలను మండల జాయింట్ యాక్షన్ కమిటీ బృందం తనిఖీ చేసింది. స్టాక్ రిజిష్టర్‌కు, బిల్లు బుక్కుకు, నోట్ బోర్డుపై ధరల వివరాల్లో వ్యత్యాసం ఉంటే కేసు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట ఏవో రాజు ఉన్నాడు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

హుజూరాబాద్, జనవరి 24: విద్యార్థులు చట్టాలపై, హక్కులపై అవగాహన పెంచుకోవాలని హుజూరాబాద్ జూనియర్ సివిల్ జడ్జీ పి అలేఖ్య అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమంలో అరుణ్‌కు మార్, అయిలయ్య, మాధవి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

హుజూరాబాద్, జనవరి 24: శారీరక ధృడత్వాన్ని పెంచు కోవడానికి యువత క్రీడల్లో రాణించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ విష్ణు అన్నారు. బుధవారం హుజూరాబాద్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతిలను పురస్కరించుకొని యువజనోత్సవాలు ముగింపు జరిగింది. కార్యక్రమంలో రాంప్రసాద్, అజయ్, విజయ్, రాజు, తేజ, ఈశ్వర్, సాయి, ఆకాష్, కార్తీకేయ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

గన్నేరువరం, జనవరి 24, మండలంలోని మైలారం శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి రూ.21 వేలను విరాళంగా ఆలయకమిటీ అధ్యక్షుడు వరాల పర్శరాములుకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దుడ్డు రేణుక మల్లేశం, చింతలపల్లి నర్సింహారెడ్డి, ముస్కు కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు సునీల్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

ఇల్లందకుంట, జనవరి 24: మండలంలోని లక్ష్మాజిపల్లె గ్రామానికి చెందిన నల్ల మల్లారెడ్డి బుధవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబీకులు తెలిపి న వివరాల ప్రకారం. మల్లారెడ్డి అనారోగ్యంతో బాధపడు తూ తనకు క్యాన్సర్ ఉందనే అనుమానంతో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

● సంక్షిప్త సమాచారం..

●భగత్‌నగర్: ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కళాశాలల గుర్తింపు రద్దుచేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు సంద గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని డిఐఈఓ కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం అందించారు.

●గణేశ్‌నగర్: ఎమ్మెల్సీగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఏకగ్రీవ ఎన్నికపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్‌లో సంబరాలు చేపట్టారు. కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

●కరీంనగర్ కల్చరల్: భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో వంద శతకాల సమీక్షలతో తీసుకరానున్న గ్రంధానికి రెండు తెలుగు రాష్ట్రాల కవుల నుంచి శతకాలను ఆహ్వానిస్తున్నట్లు అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 శతక ప్రతులను ఈ నెల 31వ తేదీ లోపు వైరాగ్యం ప్రభాకర్, ఇంటి నెం. 2-102, సీతారాంపూర్, కరీంనగర్, తెలంగాణ, 505001 చిరునామాకు పంపాలని కోరారు.

●భగత్‌నగర్: జగిత్యాలలో గుడిసె వాసులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమల్లు లక్ష్మి అన్నారు. బుధవారం నగరంలోని ముకుంద లాల్ మిశ్రాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, ఉపాధ్యక్షురాలు కె ఆశాలత, జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెలిగొండ పద్మ పాల్గొన్నారు.

●సుభాష్‌నగర్: అతిధి గృహానికి ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌గా పేరు పెట్టడం సబబేనని ప్రజామిత్ర ప్రొగ్రెసీవ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణు గోపాల్ అన్నారు. బుధవారం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

●గణేశ్‌నగర్: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో ఫిబ్రవరి 5,6 తేదీలలో చలో ఢిల్లీ పోస్టర్‌ను బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ తెలంగాణ చౌక్‌లో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.